అమృతకిరణ్ కథలపోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ (250/-)

# డామిట్ కథ అడ్డం తిరిగింది

-జొన్నలగడ్డ లలితాదేవి

అప్పుడే అలసటగా ఆఫీసునించి వచ్చింది భారతి. ఆకలి దంచేస్తోంది. ఏదన్నా టిఫిన్ చేసుకుందామంటే వీసమెత్తు ఓపికలేదు.

డబ్బా మూత తీసి చూసింది. అడుగున కాసిని మరమరాలు కనిపించాయి.

'అమ్మయ్య బ్రతికాం' అనుకుంటూ ఆ మరమరాలు ఒక పళ్ళెంలోకి పోసుకుని రవ్వంత మెత్తని ఉప్పూ, కాస్తంత కారం కలుపుకుని గ్లాసునిండా నీళ్ళు పెట్టుకుని స్థిమితంగా కుర్చీలో కూర్చుని తినడం మొదలెట్టింది.

కారం కారంగా మరమరాలు కడుపులోకి వెడుతూంటే కాసిన మంచినీళ్ళు మధ్య మధ్యలో తాగుతూ టిఫిన్ తినడం పూర్తి చేసింది.

అప్పటికి కాస్త ఉదరగోళం శాంతించినట్లయింది. లేచి మెల్లగా ఫ్లాస్కులో మిగిలిన కాస్త టీ పోసుకుంది కప్పులోకి.

ఇంతలో... పక్క వాటాలోంచి ధనాధనా చప్పుడు.. సన్నగా ఏడుస్తోన్న శబ్ధం... ఆ వెనక బూతులు తిట్టుకుంటూ బయటకు వచ్చిన మగకంఠం...

"ఛీ దరిద్రపు ముండ! శనిలా దాపురించింది. ఈ దరిద్రురాలిని చేసుకోకుండా ఉంటే లక్షల కొద్దీ కట్నం కురిసేది' అంటూ వెళ్ళిపోతున్న చెప్పుల సవ్వడీ విన్పించాయి!.

భారతి నిట్టూర్చింది. ఏం మొగుడు - ఏం పెళ్ళామో గాని అతగాడు ప్రతిసారీ ఏదో వంకన పెళ్ళాణ్ణి కొట్టకుండా ఉండడు.. అక్కడికీ ఆ పిల్లని చేసుకోవడం వల్లే తనకేదో దరిద్రం చుట్టుకున్నట్లూ - లేకపోతే తనేదో భాగ్యవంతుడయిపోయినట్లూ అరుస్తాడు.

అతగాడు కష్టపడి ఇంటరుదాకా వచ్చాడు. అది పాసై డిగ్రీలో చేరడానికి తాతలు దిగివచ్చారు.

మొదటి సంవత్సరం బి.కాం.తోనే చదువుకు కాంక్రీట్ దిమ్మకట్టేశాడు. మంచి ఉద్యోగం లేదు ఆస్తీ లేదు... అయినా ఆ పిల్లని లక్షల కొద్దీ కట్నాలు తీసుకురాలేదని రోజూ కొడుతూనే ఉంటాడు.

టీ త్రాగడం పూర్తి అయింది. కప్పు కడుగుతూంటే మరో గోల మరో పక్కనించి..

అటు పక్క వాటా ఆవిడకి... సామాన్లంటే తగని మోజు. పెద్ద పెద్ద ఖరీదైన వస్తువులు కూడా ఇన్‌స్టాల్‌మెంట్స్ మీద తీనుకుని ఇల్లంతా నింపుకుంటుంది.

ఎలాంటి వారైనా ఆమె మాటలకు టక్కున అడిగిన వస్తువులిస్తుంటారు. మొట్టమొదట కట్టవలసిన ఇన్‌స్టాల్‌మెంట్ కడుతుంది.

ఒక ఇన్‌స్టాల్‌మెంట్ కట్టిందంటే మిగిలిన వన్నీ వాయిదాలే.. వాళ్ళు ఎన్నాళ్ళని ఊరుకుంటారు? ఇంటికి వచ్చి అరుస్తుంటారు.

ఆ అరిచే సూపర్ లేటివ్ డిగ్రీని బట్టి.. తప్పని వాళ్ళకి కట్టడం.. మిగిలిన వాళ్ళకి సర్ది చెప్పుకోవడం ఆమె దినచర్య.

ఇప్పుడలాగే ఎవడో కొంపమీదకి వచ్చినట్లున్నాడు బతిమాలుకుంటోంది. భర్త జీతం ఆరేడు వందలకి మించదు.

ఇంటి అద్దెలూ, పిల్లల చదువులూ అన్నీ అందులోనే సర్దాలి. అయినా అప్పో సప్పో చేసి ఆమె ఏదో వస్తువు కొంటూనే ఉంటుంది! రోజూ గొడవలే.

మరో వాటా ఆవిడ... పిల్లాడిని ఎత్తుకుని వీధిలో నిలబడి అన్నం పెడుతోంది.

'ఏం' అలవాట్లో ఏమో.. ఇలా వీధుల్లో అన్నాలు పెట్టుకోవడం' విసుక్కుంది భారతి మనసులో.

అది నాలుగిళ్ళలోగిలి - భారతి ఒక్కతీ ఒక రెండు గదుల్లో అద్దెకి ఉంటోంది. భారతి వెనక గదుల్లో ఇంటి వారుంటారు. ఆమె ఒక ప్రయివేటు కంపెనీలో స్టెనోగా పనిచేస్తోంది.

భారతి స్టౌ అంటించి బియ్యం పడేసి ఇవతలకి వచ్చింది. బయట స్కూటరు ఆపి లోపలకు వచ్చాడు బలరాం.

"ఏంటి భారతీ, తయారు అవలేదేం?" అని అడిగాడు.

"దేనికీ?"

"మనం సినిమాకి వెడదాం అనుకున్నాం గదా!"

"సినిమాకా?" అంటూ నవ్వింది భారతి.

"ఈరోజు కాదులెండి - మరో రోజునెడదాం"

నిజానికి నిన్న సినిమాకి వెళ్ళాలనుకుంది! నిన్నంతా ఎదురుచూసినా అతడు రానేలేదు.

ఇప్పుడు వచ్చి సినిమా సినిమా అంటున్నాడు. ఈరోజు సినిమా ప్రోగ్రాం ఉంటుందని అతను చెప్పందే తనకేం తెలుస్తుంది! అయినా ఇవి పై పై కబుర్లే గాని అతడు సినిమాకి తీసుకు వెళ్ళడని నిన్ననే అర్థమైంది.

అతగాడు పైసా ఖర్చుపెట్టడు గాని ప్రేమ కబుర్లు మాత్రం గంటల కొద్దీ విసుగులేకుండా చెబుతుంటాడు.

తన తాతయ్య చిన్నప్పుడు అంటూండే వాడు



"వినేవాళ్ళు వెధవలయితే ఎన్నిగంటలన్నా బాదేస్తారు చెప్పేవాళ్ళు" అనీ..

ఆ విధంగా తను అనిపించుకోదలచుకోలేదు.

అన్నం దింపి టీ పెట్టి అతని కిచ్చింది. అది తాగి "సరే. రేపు వెడదాం రెడీగా ఉండు" అంటూ వెళ్ళిపోయాడు బలరాం.

బలరాం, భారతీ ఒకే ఆఫీసులో పని చేస్తున్నారు. బలర్గాం సామాన్యంగా ఉన్న కబుర్లు మాత్రం బాగా చెబుతాడు.

ఆ కబుర్ల పట్ల ఎవరైనా ఆకర్షితులవుతారు. భారతి కూడా అలాగే అతనంటే అభిమానం పెంచుకుంది. ఏమేమో ఊహించుకుంది.

అతను పెద్దగా డబ్బు ఖర్చు పెట్టడు గనక పొదుపరి అనీ అతణ్ణి పెళ్ళాడితే డబ్బు దుబారా చేయడనీ, తనకి దేనికీలోటు ఉండదనీ అనుకుంది.

"భారతి గారూ! ఓ వంద ఉంటే సర్దండి. ఈ స్టీలు సామాన్లబ్బాయి తెగ గొడవ పెడుతున్నాడు" అంటూ వచ్చింది ఆ పక్కింటావిడ.

"వందా? ఉన్నాయోలేవో" అంది సాలోచనగా భారతి.

"కావాలంటే వడ్డీ తీసుకోండి! వంద చాలా అవసరం" అంది బ్రతిమాలుతూ.

భారతి అంతా వెతికి వంద రూపాయలు పోగుచేసి "నాకు వడ్డీ వద్దు, పాడూవద్దు గాని రేపు ఫస్టుకి మీవారి జీతం రాగానే ఇచ్చేయండి. మా నాన్నగారికి కన్ను ఆపరేషన్ చేయించాలి. అక్కడికి డబ్బు పంపాలి' అంది భారతి.

అలాగే నంటూ తలూపి వెళ్ళిపోయిందావిడ.

ఈ డబ్బులు తిరిగి ఎప్పటికి వస్తాయో ఈశ్వరుడికే తెలియాలి.

ఏమిటో తను గభాలున "లేదు" అనలేదు. తనలో ఉండే వీక్‌నెస్ బహుశా అదేనేమో! ఎందుకనో తను తొందరగా ఏది చూసినా జాలిపడిపోతూ ఉంటుంది.

బాగా చీకటి పడింది- తలుపు గడియలేసుకుని భోజనం చేయడానికి కూర్చుంది.

ఆ మర్నాడు బలరాం "భారతీ! ఈరోజుసినిమాకి వెడదాం. లేడీస్‌కి ముందు టిక్కట్లిస్తున్నారట. నువ్వు వెళ్ళి రెండు టిక్కట్లు తీసుకుని హాలు దగ్గర వెయిట్‌చేయి! నేను వస్తాను."

భారతికి వెంటనే అర్థమయిపోయింది. ఇతగాడు తను తన డబ్బుతో టిక్కట్లు తీస్తే... వచ్చి సినిమా చూసి... కావల్సినన్ని కబుర్లు చెబుతాడు.

మొదటిసారిగా అతనంటే అదోలా అనిపించింది.

మనిషికి పొదుపు ఉండటం అవసరమేగాని మరీ సరదాగా సినిమాకి కూడా ఖర్చు చేయలేనంతగా ఉంటే భరించడం కష్టం.

"సరే! టిక్కట్లు తీసి ఉంచుతాను రండి" అంటూ వెళ్ళిపోయింది ఆఫీసు వదలగానే.

బలరాం ఆనంద పడిపోయాడు టిక్కట్ల ఖర్చు తప్పిపోయినందుకు.

భారతి టిక్కట్లతో అతను వచ్చే సరికి రెడీగా ఉంది థియేటరు దగ్గర.

ఇద్దరూ లోపలకు వెళ్ళారు. సినిమా చూస్తున్నంత సేపూ ఏదో ఒకటి వ్యాఖ్యానిస్తూనే ఉన్నాడు! భారతికి చిరాకనిపించింది.

ఇంట్రవెల్‌లో "బయటకు వెళ్ళి టీ తాగుదామా" అని అడిగింది భారతి.

"ఇప్పుడు టీ ఏమిటి? ఇంకాసేపట్లో ఇంటికి పోయి అన్నం తింటాం గదా! భోజనానికి రెండు గంటల ముందు కాఫీలూ, టీలూ ఏం తీసుకోకూడదని డాక్టర్లు చెబుతుంటే నీకు తెలియదా ఏమిటీ" అన్నాడు.

'ఛీ ఇతనింత సింగరాజు లింగరాజన్న మాట. తనెలాగో టిక్కట్లు తీసింది.. కనీసం టీ ఖర్చుక్కూడా ముఖం చూసుకుంటున్నాడు. కాఫీ టీలు త్రాగకూడదన్న ఆరోగ్య సూత్రమయితే డ్రింక్స్ ఇప్పించొచ్చు లేదా పాప్‌కారన్ కొనొచ్చు.. పోనీ చెరి రెండు సమోసాలు తిని మంచినీళ్ళు త్రాగొచ్చు. ఇప్పించాలి అన్న సరదా ఉంటే ఏదో ఒకటి చేయొచ్చు. ఇతణ్ణి కట్టుకుంటే చివరకి కూడు కూడా కడుపునిండా తిననివ్వడేమో.'

సినిమా అయ్యాక "నేను రిక్షాలో వెళ్ళిపోతాను" అంటూ అతనికి చెప్పి వెంటనే రిక్షా మాట్లాడుకుని ఎక్కేసింది.

మరో నెల రోజులు కాల గర్భంలో కలిసిపోయాయి.

తెల్లవారితే శ్రావణ శుక్రవారం. వరలక్ష్మీ వ్రతం. పెందరాడే ఇంటికి వచ్చి ఇల్లూ, వాకిళ్ళూ కడుక్కొని ముగ్గులు వేసి గుమ్మాలకు పసుపు కుంకాలు




"అమ్మగారు...ధర్మం చేయండమ్మ గారు"

"ఛస్తే చేయను"

"ఎందుకమ్మ గారు"

"ఇంత గ్లామరెస్టు గర్లనీ... నన్ను పట్టుకొని అమ్మగారు అంటావా! హు!!" అంటూ విసురుగా కసిరింది.

-చుక్కల గోపిచందర్
మహబూబాబాద్
వరంగల్ - జిల్లా.

# పరిచయం



పేరు : జొన్నలగడ్డ లలితాదేవి
పుట్టిన తేది : 22 జులై 1949
నివాసం : మచిలీపట్నం
చదువు : బి.ఏ.

అనుభవం : నాకు చిన్నప్పట్నుంచీ సాహిత్యం అంటే చాలా ఇష్టం. ఎంత ఇష్టం అంటే యద్దనపూడి, ముప్పాళ వారి పుస్తకాలు ఇష్టం. పన్నెండవ ఏటనుంచి ఏవో చిన్న చిన్న కథలూ, వ్యాసాలు రాస్తూండే దాన్ని.

-జొన్నలగడ్డ లలితాదేవి.


చిన్ననాటి నుంచీ నన్ను ప్రోత్సహించిన పత్రికలు ఆంధ్రప్రభ, ఆంధ్రజ్యోతి, ఆంధ్రపత్రిక, ఆంధ్రభూమి, వనితాజ్యోతి,స్వాతిలో దాదాపు అరవై కథలు, నాటికలు రాశాను. రెండు వందల వ్యాసాలు వివిధ వార,దిన,మాస పత్రికలకు రాశాను.

ప్రముఖుల్ని ఇంటర్వ్యూలు చేయడమంటే ఇష్టం. అలా కొన్ని పత్రికల సౌజన్యంతో కొందరు ప్రముఖుల్ని ఇంటర్వ్యూ చేశాను.

కొన్ని కథలకు అప్పుడప్పుడూ ఏవో బహుమతులు వస్తుండేవి. నవలా పోటీలలో పాల్గొనలేదు. అంచేత బహుమతులు కథల వరకే పరిమితం అయ్యాయి.

నా నవలలు చాలా కన్నడ భాషలోకి అనువదింపబడ్డాయి. దాదాపు వంద నవలల్లో 25 నవలలపైనే కన్నడంలోకి అనువదింపబడ్డాయి. వివిధ పత్రికల్లో సీరియల్స్‌గా ప్రచురితమయ్యాయి. పుస్తక పఠనం, పాటలు వినడం ఏవో కూనిరాగాలు తీసుకోవడం, క్రికెట్, హాకీ ప్రత్యక్ష ప్రసారాలు చూడటం, గార్డెనింగ్ ఇవి నా ముఖ్య అభిరుచులు.

సినిమా చూడటం కంటే సినిమా పాటలు వినడం చాలా ఇష్టం. పిల్లలున్నారు విద్యార్థి దశ ఇంకా దాటలేదు. నా కథకు కన్సోలేషన్ ప్రైజు ఇచ్చి అమృతకిరణ్ పత్రిక వారికి నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.



## మళ్ళీ జానపదాలు

ఒకప్పుడు ఎన్టీఆర్ జానపద, పౌరాణిక, సాంఘిక చిత్రాల్లో నటించి పేరు తెచ్చుకున్నారు. అయితే ఇప్పుడు జానపద పౌరాణిక చిత్రాలు తీసే సాహసం చేయడం లేదు.

క్రైమ్ (సోషియో క్రైమ్ పేరుతో) చిత్రాలు రాజ్యమేలుతూ, సెక్స్ మసాలాలు దట్టించే సినిమాలు వస్తోన్న రోజులు. ఈ రోజుల్లో సాహసించి అలనాటి చిత్రనిర్మాణ సంస్థ విజయాచందమామ పతాకంపై భైరవద్వీపం అనే జానపద చిత్రాన్ని నిర్మించి జానపద చిత్రాలకు ప్రాణం పోశారు.

నాకూ జానపద, పౌరాణిక పాత్రలు పోషించాలని ఉంది. అలాంటి చిత్రాలను నిర్మించే నిర్మాతలు రావాలిగా అంటోన్న బాలకృష్ణ భగవాన్ శ్రీ కృష్ణ అనే పౌరాణిక చిత్రాన్ని నిర్మించే ప్రయత్నంలో ఉన్నాడు.

-సాకేత్

పెడుతోంది భారతి.

స్కూటర్ బయట ఆపి లోపలకు వచ్చాడు బలరాం.

ఇల్లంతా తెల్లని ముగ్గులతో ఎంతో అందంగా ఉంది.

"ఏమిటీ రేపు వరలక్ష్మీ వ్రతం నువ్వు కూడా చేస్తున్నావా?" వ్యంగ్యంగా అడిగాడు బలరాం.

ఆ వ్యంగ్యాన్ని వెంటనే గమనించింది భారతి.

"నువ్వు కూడా అంటే నేను లక్ష్మీదేవికి పూజ చేసుకోకూడదనా మీ ఉద్దేశం?"

"ఇల్లాళ్ళు చేయాల్సిన పూజలు నీలాంటి ఉద్యోగస్తురాలు, చేయడమేమిటానీ!"

ఆ మాటతో మండిపోయింది భారతికి.

"మూరెడు పసుపుతాడు, మూడు ముళ్ళతో ఆడది ఇల్లాలవుతుంది. అంతకన్నామీలాంటి పురుష పుంగవులకు దాసి అవుతుందంటే సరిపోతుంది

పెళ్ళి కానంత మాత్రాన పూజలు చేసుకోకూడదన్న నిబంధన లేమీ లేవుగా. పురాణాల్లో కన్నె పిల్లలు నోచే నోములు ఎన్నో ఉన్నాయి. మీకు తెలీదేమో.

పెళ్ళయిన స్త్రీ మరింత ఆర్భాటంగా చేసుకుంటే నాలాంటి స్త్రీ సింపుల్‌గా చేసుకుంటుంది.

ఉద్యోగాలు చేసి బజార్లంబడి తిరిగినంత మాత్రాన సాంప్రదాయాల్నీ.. మన సంస్కృతినీ విస్మరించాలి.. విడిచిపెట్టాలి అన్న రూలేం లేదుగా.

అయినా మీకింకో విషయం స్పష్టంగా చెబుతున్నాను, ఈరోజు నించి మీరు మా ఇంటికి రాకండి.


మీకూ నాకూ ఆఫీసులో ఎంత వరకు అవసరమో అంత వరకే మాట్లాడండి.

అక్షరం అధికంగా వచ్చినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయి.. అయినా నన్నూ! నా వ్యక్తిత్వాన్నీ అవమానించడానికి మీరెవరూ? మీ స్వభావం మూడు నెల్లనించి గమనించి గమనించి విసిగిపోయాను.

మీలాంటి లోభినీ, స్వలాభపరుడిని కట్టుకోలేను. స్త్రీలని చులకనగా చూస్తూ ఏదో గొప్పగా మాట్లాడాననుకుంటూ అవమానకరంగా ప్రవర్తించే మీలాంటి వాడి...తోడూ నీడా నాకు అక్కర్లేదు.. నా బ్రతుకు నేను బ్రతక గలను... ప్లీజ్ గో అవే" అంది నిష్కర్షగా.

"డామిట్ కథ అడ్డం తిరిగింది!" అనుకుంటూ బయటకు నడిచాడు మిస్టర్ బలరాం.★


-జొన్నలగడ్డ లలితాదేవి,
డి.కృష్ణవేణమ్మ ఇంటిమేడ మీద,
మాజేటివారి వీధి,
గాంధీనగరం,
విజయవాడ - 3.


ఎ. సరోజ, హెచ్. నం. 12-10-933, వారాసిగూడ, సికింద్రాబాదు - 61.